ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.31.03.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. అంకుర సంస్థల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం యువతకు ప్రోత్సాహకం ఇస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
2. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో ప్రభుత్వం కోర్టు ఆదేశాల మేరకే వ్యవహరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
3. రాష్ట్రవ్యాపంగా ముస్లీంలు రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు.
4. హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై తగ్గించిన టోల్ ఫీజులు ఈ రాత్రి నుంచి అమలులోకి వస్తాయి.

------------------------------

**యువత- కిషన్ రెడ్డి**

అంకుర సంస్థలు, వ్యాపార సంస్థల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం యువతకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ లో వికసిత్ భారత్ ఎంటర్ ప్రేన్యూర్స్ నెట్వర్క్ కార్యాలయాన్ని కేంద్ర మంత్రి ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే జిల్లా

స్థాయి, నియోజక వర్గ స్థాయి నుంచి యువత కొత్త వ్యాపార సంస్థలు, అంకుర్ సంస్థలు ఏర్పాటు చేయటానికి ముందుకు రావాలని కిషన్ రెడ్డి అన్నారు. వ్యాపార, అంకుర సంస్థలు ఏర్పాటు చేయాలనుకునే వారికి వికసిత్ భారత్ ఎంటర్ ప్రేన్యూర్స్ నెట్వర్క్ పూర్తి స్థాయిలో సహాయం, మద్దతు ఇస్తుందనీ, అవసరమైన శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తుందనీ పేర్కొన్నారు.

**(Soundbyte-Kishanreddy)**

**(MSL)**

-----------------------------------

**పొన్నం**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద చదును చేస్తున్న భూములు యూనివర్సిటీవి కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం భూములను తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయల సంస్థకు అప్పగించినట్లు ఆయన ఈ రోజు విలేకరుల సమావేశంలో చెప్పారు. అవసరమైతే యూనివర్సిటీ భూములపై పునః పరిశీలన చేస్తామని తెలిపారు. ఈ భూములపై కేసులు ఉన్నాయని గతంలో వాటిని పరిశ్రమలకు కేటాయించారని కానీ తమ ప్రభుత్వం వాటిని కాపాడుతుందని ప్రభాకర్ వివరించారు.

**డెస్క్**

-----------------------------------------

**బండి సంజయ్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హరిత విధ్వంసానికి పాల్పడుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కాళేశ్వరం నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వం 25 లక్షల చెట్లను తొలగించిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం

గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయంలో వృక్షాలను తొలగించే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. అటవీ మాఫీయాలో తెలంగాణ బంధీగా మారిందని సంజయ్ వ్యాఖ్యానించారు.

**పీటీసీ/హైదరాబాద్**

----------------------------

**లీడ్ రంజాన్**

తెలంగాణ వ్యాప్తంగా ముస్లీంలు ఈ రోజు రంజాన్ పర్వదినం - ఈద్-ఉల్-ఫితర్ ను భక్తి శ్రద్ధలతో ఆనోందోత్సహాలతో జరుపుకుంటున్నారు. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం నిన్న సాయంత్రం నెల వంక కనిపించడంతో ఈ రోజు ఈద్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ పాత బస్తీలో రంజాన్ సందడి నెలకొంది. ప్రధానమైన మక్కా మసీద్, మీరాలం ఈద్గాలో తెల్లారుజాము నుంచి జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో ముస్లీంలు పాల్గొన్నారు. ఈ ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ను మళ్లించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లోని మసీద్ లో కూడా రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కూకట్ పల్లిలోని ఎల్లమ్మబండ, కుతుబ్ షాహీ, మాదన్నపేట ఈద్గాల వద్ద, జామ మసీద్-అమేనా, బాగ్ ఏ అమ్ షాహీ మసీద్, మలక్ పేట జామీయా మసీద్ ఉస్మానియా, మెహిదిపట్నంలోని అజీజియా, అంబర్ పేట లోని జామ మసీద్ సహ్ పలు చోట్ల సామూహిక ప్రార్థనల్లో వేలాది మంది పాల్గొన్నారు. ప్రవచనాలు, ఖురాన్ పఠనం నిర్వహించారు. ముస్లీంల కొత్త బట్టలు, ధరించి ప్రార్థనల్లో పాల్గొనడంతో పాటు పేదలకు ధానధర్మాలు చేశారు. షీర్ కుర్మా వంటి తీపి వంటకాలతో కుటుంబ సభ్యులతో పాటు ఇతర మతాల మిత్రులతో వింధు వినోదాల్లో పాల్గొంటున్నారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇలా ఉండగా హైదరాబాద్ లో రంజాన్ మాసం సందర్భంగా రాత్రిపూట దుకాణాలు తెరిచి ఉంచటానికి నెల రోజుల పాటు ఇచ్చిన అనుమతి గడువు నిన్నటితో ముగిసింది.

**MSL**

--------------------------

**రంజాన్ - జిల్లాలు**

కరీంనగర్ పట్టణంలోని రేకుర్తి ఈద్గా వద్ద మాజీ మంత్రి, శాసనసభ్యుడు గంగుల కమలాకర్ రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భావితరాలకు బంగారు భవిష్యత్తు ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని, సిరిసిల్ల వేములవాడ పట్టణాలతో పాటు, పలు మండలాల్లో ముస్లింలు మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. వేములవాడ పట్టణంలో ఈద్గా వద్ద జరిగిన రంజాన్ వేడుకల్లో శాసనసభ్యుడు , ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లాలోని పలు ఈద్గాలలో చిన్నారులు, యువకులు, వయో వృద్ధులు వేలాదిగా తరలి వచ్చి ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మత గురువు ఈద్ ఉల్ ఫితర్ పండుగ విశిష్టతను వివరించారు.

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈద్గ వద్ద ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

నిర్మల్ జిల్లాలో రంజాన్ సందర్భంగా పెద్ద సంఖ్యలో ముస్లింలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ముస్లీంలు రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. చెన్నూర్ లో ఎమ్మెల్యే వివేక్ ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ అని, వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తుందని ఆయన చెప్పారు.

నల్గొండలోని ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లీం, మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.

వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఈద్గాలు, మసీద్ ల వద్ద రంజాన్ సందడి నెలకొంది. వరంగల్ లోని మండి బజార్ ఈద్గాలో మంత్రి కొండా సురేఖ రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. హన్మకొండ బొక్కలగడ్డ ఈద్గా వద్ద ప్రార్థనల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా ధర్మపురిలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం విప్ ఎ. లక్ష్మణ్ కుమార్ పాల్గొని ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

**పీటీసీలు**

---------------------------

**యాడ్ జిల్లాలు**

ఖమ్మంలోని గొల్లగూడెం ఈద్గాలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఈద్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందని చెప్పారు.

**పీటీసీ**

------------------------------

**టోల్ ఫీజు**

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు టోల్ ఫీజును తగ్గిస్తూ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్ ఫీజులు ఈరోజు  అర్ధ రాత్రి నుంచి అమలులోకి వస్తాయి. నెంబర్ 65 హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై తెలంగాణలోని యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలో చిల్లకల్లు వద్ద మొత్తం మూడు టోల్‌ప్లాజాలు ఉన్నాయి. 2026 మార్చి 31 వరకు అంటే ఏడాది పాటు తగ్గిన టోల్ ధరలు అమలులో ఉండనున్నట్లు ఎన్హెచ్ఏఐ తెలిపింది. ఇలా ఉండగా హైదరాబాద్ లోని ఔటర్ రింగ్ రోడ్ పై టోల్ చార్జీలు పెంచారు. ఈ పెంపుదల రేపటి నుంచి అలల్లోకి వస్తుంది.

**(DEDK)**

-------------------------

**ములుగు- బైట్**

ములుగు జిల్లా ఏటూరునాగారంలోని మానసపల్లికి చెందిన దైనంపల్లి ప్రవీణ్ కుమార్ గ్రూప్ 1 ఫలితాల్లో 105 వ ర్యాంకు సాధించాడు. చిన్న వయసులోనే తల్లి తండ్రులను కోల్పోయి , గ్రామపంచాయతీ లో స్వీపర్ గా పనిచేసే నానమ్మ అండతో చదివి ఈ ర్యాంక్ తెచ్చుకున్నానని ప్రవీణ్ కుమార్ ఆకాశవాణికి తెలిపాడు.

**----------- BYTE -------------**

**(PTC)**

----------------------------

**సన్నబియ్యం**

రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుంచి రేషన్ కార్డులపై సన్నబియ్యం పంపిణీ ప్రారంభమవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న సాయంత్రం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో ఈ పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులతో పాటు కొత్తగా ఇచ్చే రేషన్‌కార్డులపై కూడా ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం సరఫరా నిరంతరం కొనసాగుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సన్నబియ్యం పంపిణీతో ప్రభుత్వంపై 2,800 కోట్ల రూపాయల.అదనపు భారం పడుతుంది. రాష్ట్రంలో మూడు కోట్ల మందికి పైగా ప్రజలకు సన్నబియ్యం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**(DESK)**

--------------------------

**వాతావరణం**

గాలిలో తేమ శాతం పడిపోవడంతో తెలంగాణా వ్యాప్తంగా వీడి తీవ్రత పెరిగింది. నిన్న రాష్ట్రంలోనే తక్కువగా హైదరాబాద్లో 26 శాతం తేమ మాత్రమే నమోదయింది. తేమ శాతం ఇలా నమోదవడానికి భూమిపై చెట్ల సంఖ్య తగ్గిపోవడం, కాలుష్యం పెరగడం, నీటి వనరులు ఎండిపోవడం ప్రధాన కారణమని నిపుణులు పేర్కొంటున్నారు.

**డెస్క్**

--------------------------